www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

మంగళవారం | 16 | డిసెంబర్ | 2025 పేజీలు : 8

## నా డబ్బులు నాకివ్వండి..!





- తీర్థాలలో ఓ సర్పంచ్ అభ్యర్థి వేకువజామునే వసూలు
- తిట్లదండకం అందుకోవడంతో తిరిగిచ్చేసిన వైనం

2లో..

# పంపిణీయే విజయ రహస్యం..!




-విచ్చలవిడిగా నగదు, మద్యం పంపిణీ

-పంచాయతీల్లో ప్రలోభాలకు పరాకాష్ట






**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఎన్నికలంటే పోటీ చేయాలనుకునే అభ్యర్థులు భయపడే పరిస్థితి ఏర్పడింది. ఐదేండ్ల ప్రజాసేవ ప్రజలతో సత్సంబంధాలు ఇవేవి ఎన్నికల్లో పని చేయడం లేదు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలను తలదన్నే రీతిలో ప్రలోభ పర్వం కొనసాగుతుంది. అది ఎంతగా అంటే పరాకాష్టకు చేరింది. సామాన్యులు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేదు. కనీసం వార్డు మెంబర్‌కు గెలవాలన్న గట్టి పోటీ ఉన్న పంచాయతీ అయితే తక్కువలో తక్కువ లక్ష రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. మొదటి రెండు దఫా ఎన్నికలను మిగతా 2లో..

## సిపిఐతోనే గ్రామాల అభివృద్ధి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే గ్రామీణ ప్రాంత సమస్యలు పరిష్కారం కావడంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొందరు నిధుల కేటాయింపు ఇతరత్రా విషయాలకు సంబంధించి అపరిపక్వతతో కూడిన మాటలు మాట్లాడుతున్నారని ఇటువంటి మాటలను ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని



-రాజకీయ పరిపక్వత లేని వారి మాటలు పట్టించుకోవద్దు

-పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కూనంనేని

ఆయన స్పష్టం చేశారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్‌నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, సీతారామపురం, వేపలగడ్డ, లాలుతండా, రేగళ్ల పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించామని వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైన్లు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ కార్యాలయ నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. మరికొన్నింటికి ప్రతిపాదనలు పంపించామని ఆయన మిగతా 2లో..

## స్వామి నీ భూములు పదిలమేనా..?




-దేవాలయ భూములు ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్...?

-రెవెన్యూ అధికారుల చేతివాటంపై అనుమానాలు

-విచారణ చేస్తే అనేక అంశాలు వెలుగులోకి..

**ప్రజాపక్షం/ వైరా :** వైరా మండలంలో ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారన్న అనుమానాలు, ఆరోపణల నేపథ్యంలో పులిగుట్ట లక్ష్మినర్సింహాస్వామి భూములు పదిలమేనా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే మండలంలో ఒక ప్రభుత్వ డొంకను ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారన్న నేపథ్యంలో దేవుని భూములపైనా అనుమానాలు వస్తున్నాయి. వైరా మండలంలోని గొల్లపూడి రెవెన్యూ పరిధిలో పులిగుట్ట లక్ష్మినర్సింహా స్వామికి సుమారు 182 ఎకరాల భూమి ఉంది. ఇందులో మెట్ట, మగాణి రెండు ఉన్నాయి. ఇది అతి పురాతన దేవాలయంగా చెబుతుంటారు. వైరా మండలంలోని గన్నవరం, గొల్లపూడి, పాలడుగు, బోనకల్ మండలంలోని రాపల్లి గ్రామాల నడుమ ఈ దేవాలయం ఉంటుంది. ఈ దేవాలయానికి సమీపంలో ఏ గ్రామం ఉండదు. నాలుగు గ్రామాల కూడలిలో ఉండే ఈ దేవాలయానికి ఆనాటి సంస్థానాధీశులు ఈ భూమిని కేటాయించి నిత్య నైవేద్యాలు జరిగేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఈ భూమి కౌలు విషయంలోనూ కొంత వివాదం నడుస్తుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ డొంక రియల్ వ్యాపారి సహకారంతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయం వెలుగు చూడడంతో ఇప్పుడు ఈ భూములు కూడా ఒకరిద్దరు ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయించి ఉంటారన్న అనుమానం జరుగుతుంది. వైరా సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని ఓ డాక్యుమెంట్ రైటర్ వద్ద నుంచి మిగతా 2లో..

# పంపిణీయే విజయ రహస్యం..!





**(మొదటిపేజీ తరువాయి)**
పరిశీలిస్తే రాజకీయ పార్టీలకు ఉండాల్సిన కట్టుబాటుతనం కానీ, బంధుత్వాలు లేదా గతంలో సేవలను పొందిన నాటి రోజులు గుర్తుంచుకునే పరిస్థితి లేదు. పైసా మే పరమాత్మ హై అన్నట్లు ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారి వైపు మొగ్గుతున్నారు. డబ్బులకు ఓటర్లు మొగ్గు చూపుతుండటంతో ధనవంతులు బాగా ఖర్చు చేయగలిగిన వారు మాత్రమే ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. నామినేషన్ సమయానికి గ్రామాల్లోకి రావడం హడావుడి చేయడం ఏదో ఒక రకంగా ఓటర్లను ప్రలోభ పెట్టడం ఆ తర్వాత గెలిచినా ఓడినా ఆ ఊరి ముఖం చూడకుండా ఉండటం ఇటీవల కాలంలో అలవాటుగా మారింది. 400 నుంచి 500ల ఓటర్లు కలిగిన ప్రాంతంలో రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించుకోవచ్చు. ప్రలోభాలకు జనం మొగ్గుతుండటంతో ఓటు విలువ అమాంతంగా పెరిగిపోయింది. మొదటి దశలోనే ఓటుకు రూ. 3వేల నుంచి రూ.4వేల వరకు ఖర్చు చేశారనుకుంటే ఆదివారం జరిగిన రెండవ దఫా ఎన్నికల్లో ఖమ్మం రూరల్ మండలంలో ఒకట్రెండు పంచాయతీలలో ఓటు ధర రూ. 10వేలకు పైగానే చేరుకుంది. గట్టి పోటీ ఉన్న చోట ఓటర్లు ఎక్కువగా ఉన్న ఇంటికి లెక్కలతో పని లేకుండా రూ.50వేల నుంచి లక్ష రూపాయల వరకు విసురుతున్నారు. ఓటర్లు కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. గతంలో పార్టీల పరంగా ఓటర్లు గ్రామాల్లో విడిపోయి ఉండేవారు. తాము బలపరుస్తున్న వారి గుర్తులను తమ ఇండ్ల ముందు ప్రదర్శించేవారు. ఇప్పుడు ఆ తీరు మారిపోయింది. ఏ ఓటరు ఎవరి వెనక ఉన్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఏ పార్టీ అభ్యర్థి వైపు మొగ్గు చూపకుండా మౌనంగా ఉంటూ ఇరువైపులా డబ్బులు తీసుకుంటున్నారు. చివరకు ఓటు ఎవరికి వేస్తున్నారన్న దానిపై రెండవ దఫా ఎన్నికల్లో కొంత స్పష్టత కనిపించింది. అత్యధికంగా డబ్బులు పంపిణీ చేసిన వారి వైపు ఓటర్లు మొగ్గు చూపారు. గతంలో స్వచ్ఛందంగా ఓటు వేయడం స్థానే మద్యం పంపిణీ వచ్చింది. ఆ తర్వాత పురుష ఓటర్లకు మద్యం పంపిణీ చేస్తే మహిళా ఓటర్ల సంగతేమిటని మహిళా ఓటర్లకు చీరల పంపిణీ ప్రారంభించారు. ఆ తర్వాత వస్తు పంపిణీ జరిగింది. ఇప్పుడు ఏకంగా నగదు పంపిణీ ప్రారంభమైంది. దీనితో ఐదేండ్ల పాటు ఆయా గ్రామాల ప్రజలను అంటిపెట్టుకుని ఉండి వివిధ రకాల సేవలను అందించిన వారు పంచాయతీ ఎన్నికల తెరపై కనిపించడం లేదు. ఇప్పుడు డబ్బులు ఉన్నవారే పోటీకి అర్హులన్న భావన బలపడుతుంది. పక్కనే ఉండి ఇంత కాలం మద్దతుగా నిలిచిన వారిని పోటీలో నిలిపితే డబ్బులు లేకపోతే గెలవరన్న ప్రచారం తెరపైకి వచ్చింది. ఇప్పుడు ఇంటింటికి చికెన్, మటన్ పంపిణీ కూడా అలవాటైపోయింది. ఓటర్లను బట్టి పంపిణీ జరుగుతుంది. మొత్తంగా రెండు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పంపిణీయే విజయ రహస్యంగా మారింది. మూడో దఫాలోనూ ఇందుకు భిన్నంగా లేకపోవచ్చు.

# కూసుమంచి మండలంలో సర్పంచులు వీరే..

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలో నిర్వహించిన రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన గ్రామ సర్పంచులు వివరాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ సర్పంచులుగా గెలిచిన పంచాయితీ వివరాలు అగ్రహారం సర్పంచ్‌గా మల్లెల స్వాతి, అజ్మీర హిరామాం తండా సర్పంచ్‌గా ఆమని, బోడియాతండ సర్పంచ్‌గా బోడా వీరు, సంధ్యతండ సర్పంచ్‌గా బొంగ నాయక్, చౌటపల్లి సర్పంచ్‌గా మక్క రామకృష్ణ, ధర్మతండ సర్పంచ్‌గా జర్పుల కిరణ్మయి, నాయకన్గూడెం సర్పంచ్‌గా కంచరి సైదమ్మ, గంగబండతండ సర్పంచ్‌గా వడిత్య రాజమ్మ, జీళ్లచెరువు సర్పంచ్‌గా ఐతగాని వెంకటరమణ, కూసుమంచి సర్పంచ్‌గా కొండ కృష్ణవేణి, కొత్తూరు సర్పంచ్‌గా లొడిగ నీలకంఠం, లాల్‌సింగ్ తండ సర్పంచ్‌గా భూక్యా సావిత్రి, లోక్యా తండ సర్పంచ్‌గా వడిత్య వెంకటేష్, లింగారంతండ సర్పంచ్‌గా వడిత్య పుష్పావతి, మల్లాయిగూడెం సర్పంచ్‌గా బాదావత్ నరేష్, మునిగేపల్లి సర్పంచ్‌గా గంగా స్రవంతి, నర్సింహలగూడెం సర్పంచ్‌గా కలికిని సరిత, నేలపట్లనూకల సర్పంచ్‌గా శోభన్ బాబు, పాలేరు సర్పంచ్‌గా బానోతు నాగేశ్వరరావు, పోచారం సర్పంచ్‌గా సల్వాది గురుమూర్తి, తురకగూడెం సర్పంచ్‌గా బుర్ర కృష్ణ, ఎర్రగడ్డ తండ సర్పంచ్‌గా జర్పుల అనసూర్య, గోరీలపాడుతండ సర్పంచ్‌గా బానోత్ సరస్వతి, కోక్యాతండ సర్పంచ్‌గా హోలావత్ వీరయ్య, గట్టు సింగారం సర్పంచ్‌గా మేడేపల్లి విజయ, మల్లేపల్లి సర్పంచ్‌గా తెల్లమేకల భవిత, ముత్యాలగూడెం సర్పంచ్‌గా పేరెల్లి అశోక్, కేశ్వాపురం సర్పంచ్‌గా బానోత్ మమత, పెరికశింగారం సర్పంచ్‌గా కందునూరి మంగమ్మ గెలిపారు. అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ గెలిచిన పంచాయితీ 12 వివరాలు ఇలా ఉన్నాయి. జక్కేపల్లి సర్పంచ్‌గా నలబోలు చంద్రారెడ్డి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ సర్పంచ్‌గా తంగెళ్ల లక్ష్మయ్య, గైగొళ్లపల్లి సర్పంచ్‌గా బాదావత్ అనూష, గురువాయిగూడెం సర్పంచ్‌గా బానోతు బిక్షం, మంగలితండ సర్పంచ్‌గా గుగులోతు మాధవి, రాజుపేట సర్పంచ్‌గా బానోత్ మహేష్, రాజుపేట బజార్ సర్పంచ్‌గా భూక్యా శిరీష, భగత్వీడు సర్పంచ్‌గా భూక్యా వసంతలక్ష్మీ, ఈశ్వరమా ధారం సర్పంచ్‌గా కొలిశెట్టి శ్రీనివాస్, కిష్టాపురం సర్పంచ్‌గా కొండ సైదులు, జుజ్జులరావుపేట సర్పంచ్‌గా దాట్ల సలీం, చేగొమ్మ సర్పంచ్‌గా బత్తుల వీరస్వామిలు ఎన్నికైన్నారు.

# ములకలపల్లి మండలంలో ఎన్నికైన సర్పంచులు వీరే..

**ప్రజాపక్షం/ములకలపల్లి:**ములకలపల్లి మండలంలో 20 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. అందులో ఒకటైన చాపరాలపల్లి గ్రామ పంచాయితీ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం జిల్లా కలెక్టర్ ఎన్నికలను నిలుపుదల చేశారు. కాగా 19 గ్రామ పంచాయితీలకు గాను ఒక గ్రామ పంచాయితీ పొగళ్లపల్లి ఏకగ్రీవం అయింది. 18 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరగగా అందులో విజయం సాధించి సర్పంచ్‌గా కొలువుదీరనున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. చౌటిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తానం పద్మ, గుట్టగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా స్వత్రంత అభ్యర్థి వాడే చిన్న రాములు, జగన్నాధపురం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంజా వినోద్, కమలాపురం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సిపిఎం పార్టీ అభ్యర్థి వగ్గెల రాధ, మాధారం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సిపిఎం పార్టీ అభ్యర్థి గంప సుజాత, ముకామామిడి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ అభ్యర్థి కోర్స ఆదిలక్ష్మీ, ములకలపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోర్స చంద్రకళ, ముత్యాలంపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సర్పంచ్‌గా కల్లూరి కిషోర్, పాత గంగారం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి సోడె చైతన్య, పూసుగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ధర్మా, రాచన్నగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మడకం విజయ, సీతాయిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కారం చంద్రకళ, సీతారాంపురం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి కుంజా రవి, తాళ్లపాయి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం సుజాత, తిమ్మంపేట గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుర్రం శ్రీనివాసరావు, రామచంద్రపురం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రసపుత్ర తిరుపతమ్మ, వికే రామవరం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఊకే ఆదిలక్ష్మీ, పొగళ్లపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మడకం రవి, పాత గుండాలపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ అభ్యర్థి కారం వెంకటేష్‌లు విజయం సాధించారు. త్వరలో వీరు సర్పంచ్‌లుగా బాధ్యతలను స్వీకరించనున్నారు.

# నేడు మధిరలో భట్టి పర్యటన



**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంగళవారం మధిరలో పర్యటించనున్నారు. ఉదయం 7.30కు ప్రజా భవన్‌లో బయలుదేరి ఉదయం 11.30కు మధిరకు చేరుకోనున్నారు. మధిరలో అధికారులు, అనాధికారులతో సమావేశమవుతారు. ఆ తర్వాత నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను కలిసి అభినందనలు తెలియజేస్తారు. మధ్యాహ్నం మూడు గంటలకు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారు.

# నా డబ్బులు నాకివ్వండి..!

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన ఓ సర్పంచ్ అభ్యర్థి...ఓటర్లకు పంచిన డబ్బులను తిరిగి వసూలు చేశాడు. వేకువజామునే తనకు ఓటేయ్యని వారి ఇంటికి వెళ్లి తిట్లదండకం అందుకుంటుడంతో ఓటుకిచ్చిన డబ్బులను తిరిగిచ్చారు. ఈ ఘటన ఖమ్మంరూరల్ మండలం తీర్థాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. సంబంధిత వీడియో వాట్సప్ గ్రూపుల్లో వైరల్‌కావడంతో తీవ్రచర్చనీయాంశంగా మారింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా ప్రమీలనాగరాజు పోటీ చేసి ఓటర్లకు డబ్బులు పంచాడు. కానీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి భూక్య శైలజ శివశంకర్ 156ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. కాగా ఈ క్రమంలో తనకు ఓట్లు వేయిని వారు డబ్బులు ఇవ్వాలని ఇండ్ల వద్దకు వెళ్లి తిట్ల దండకం అందుకున్నాడు. ఈ నేపథ్యంలో ముందుగానే ఓటు వేయని వారు డబ్బులను తిరిగిచ్చారు. ఇలా సుమారు 8లక్షలు డబ్బులు తిరిగి రాబట్టినట్లు తెలిసింది. ఈ విషయం పోలీసులకు తెలీడంతో డబ్బు వసూలు చేసిన వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుండగా ఓ నాయకుడు తీసుకుపోనివ్వకుండా అడ్డుకున్నట్లు తెలిసింది. కాగా ఓటుకు డబ్బులు పంచడమే తప్పు అలాంటిది ఓటు వేయకుంటే డబ్బులు ఇవ్వాలంటూ తిట్ల దండకంతో వసూలు చేయడం శోచనీయంగా మారింది.

# సిపిఐతోనే గ్రామాల అభివృద్ధి

**(మొదటిపేజీ తరువాయి)**
తెలిపారు. ఓట్ల కోసం కొందరు ఓటర్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కూనంనేని ఆరోపించారు. నిధులు ఎవరి సొత్తు కాదని అవి ప్రజా ధనమని ఎవరి ఇంట్లో నుంచి అభివృద్ధి పనులకు కేటాయించడం లేదని ఆయన తెలిపారు. రెండవ దఫా పంచాయతీ ఎన్నికల్లో సిపిఐకి ప్రజలు సంపూర్ణ మద్దతునిచ్చి భారీ విజయాన్ని చేకూర్చారని అదే రీతిలో మూడవ దఫాలో కూడా ఓటర్లు సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, లక్ష్మి పతి, శ్రీనివాస్, నునావత్ గోవింద్, సఫవత్ రవి, రాజు, సత్యనారాయణ, శేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి నీ భూములు పదిలమేనా..?

**(మొదటిపేజీ తరువాయి)**




పెద్ద మొత్తంలో వైరా తహసీల్దార్‌కు డబ్బులు బదిలీ కావడం వెనక అనేక లావాదేవీలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. డొంక రిజిస్ట్రేషన్ వెలుగు చూసిన తర్వాత శ్రీనివాసరావు సెలవుపై వెళ్లడం కూడా అనుమానాలకు ఊతమిస్తుంది. ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి చెప్పిన దానికి తల ఊపుతూ వైరా రెవెన్యూ శాఖ చెప్పిన పని చేస్తున్నదని ఒక ఫ్యాన్సీ దుకాణ నిర్వహకుడు డొంకను రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్ లేదా ఇతర ఉన్నతాధికారులు వైరా ప్రభుత్వ, దేవాదాయ ధర్మాదాయ భూములకు సంబంధించి సమగ్ర విచారణ జరపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి
### -డిఎంకు వినతి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సత్తుపల్లి డిపో మేనేజర్‌కు ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. కార్మికులకు డ్యూటీలో మార్పుకు అనుమతించాలని మహిళా కండక్టర్లకు విశ్రాంతి గదులను కేటాయించాలని, కండక్టర్ల చార్ట్ కౌన్సిలింగ్ డ్యూటీని వెంటనే నిర్వహించాలని తదితర 25 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, రాంబాబు, యూనియన్ నాయకులు ఉపేందర్, అప్పారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలతో విజయాలు సొంతం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**- పోలేపల్లిలో ఇన్నోవేషన్-స్కిల్‌సెంటర్ ప్రారంభం**







**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యతను పెంచుకుంటే జీవితంలో విజయాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని పోలేపల్లిలోని భద్రాద్రికాలనీలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్‌స్కిల్ సెంటర్‌ను ప్రారంభించారు. తొలుత కేంద్రీ విద్యాలయ సంఘటన ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా అత్యున్నత విద్యను ప్రభుత్వరంగంలో అందించే సంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు మంచి పేరు ఉందన్నారు. దీనికి ఉదాహరణగా కలెక్టర్‌గా నాకు అనేక దరఖాస్తులు వస్తాయంటేనే ఎంతో మంచి డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో చదివేందుకు అవకాశం వచ్చిన ప్రతి విద్యార్థి అదృష్టవంతుడన్నారు. కానీ తనకు ఇటువంటి మంచి విద్యాలయాల్లో చదువకునే అవకాశం లభించలేదన్నారు. మన దగ్గర ఉన్న సదుపాయాలను ఎంత మెరుగ్గా వినియోగించుకుంటామనేది మన సక్సెస్ ఆధారపడి ఉంటుందన్నారు. కేంద్రీయ విద్యాలయంలో చదివే విద్యార్థులు క్రీడలలో, అకడమిక్స్‌లో సమాంతరంగా రాణిస్తున్నారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలో మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి సమగ్ర అభివృద్ధికి కేంద్రీయ విద్యాలయాలు దోహదపడుతున్నాయన్నారు. జీవితంలో మనం విజయాల వెనుక పరిగెత్తవద్దని, మనకు ఆసక్తి ఉన్న రంగాలలో విశిష్టమైన నైపుణ్యత పెంచుకుంటే విజయాలు వాటంతటవే మనకువస్తాయన్నారు. సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ వంటి క్రీడాకారులు సైతం ఒకేరోజు గొప్పవారు కాలేదన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడై ఏ లక్ష్యాన్ని అసాధ్యంగా భావించవద్దని, చిన్నతనంలో తాను కూడా సివిల్ సర్వీసెస్ పెద్ద పెద్ద స్కూల్స్‌లో చదివే వారి కోసమేనని భావించనన్నారు. మనపై మనం ఎప్పుడు నమ్మకం వదలవద్దని, కష్టం, నమ్మకం కలిస్తే ఎంత పెద్ద లక్ష్మ మైన సాధ్యం అవుతుందన్నారు. విజయాలు జీవన ప్రయాణంలో ఒక భాగంగా మాత్రమే పరిగణించాలని తెలిపారు. అనంతరం పీఎం శ్రీ కేంద్రీయ పాఠశాల చైర్మన్ హోదాలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకుట్టుకున్నారు. అలాగే విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమోంటోలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురంమున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, డివైఎస్ఓ సునీల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కవీంద్ర రాయ్, టీచర్లు నసీరుద్దీన్‌బాబా, సిహెచ్ నరేంద్రకుమార్, అనిల్‌భట్, తన్మాయి ఉర్మిళ, విఖాష, మమత, త్రినేత్ర తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఐక్య కార్యాచరణ

**-జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి**
**-టియుడబ్ల్యూజెఎఫ్ నాయకులు మామిడి సోమయ్య**




**ప్రజాపక్షం/ఖమ్మం :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య కార్యాచరణతో ముందుకు సాగనున్నట్లు టియుడబ్ల్యూజెఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య తెలిపారు. రెండేళ్లుగా జర్నలిస్టుల సమస్యలేవి పరిష్కారానికి నోచుకోలేదని అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజెఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్య పరిష్కరానికి దృష్టి సారించాలన్నారు. కొందరు సంఘాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని తప్పు చేసే వారిపై క్రమశిక్షణ తప్పదన్నారు. టియుడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరు యాత్ర చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలో యూనియన్ బాధ్యులు పులిపలుకుల ఆనందం, వల్లాల జగన్, శ్రీనివాస్, బాబురావు తదితరులు ప్రసంగించారు.

**నూతన కమిటీ ఎన్నిక...**

సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్ లు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీలోకి అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వరరావు, కోదుమూరు భద్రయ్య, కుంభం రవికుమార్ తదితరులను తీసుకున్నారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి పలు తీర్మానాలను ఆమోదించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

**-కాంగ్రెస్ 17,**
**సిపిఎం 6, బిఆర్ఎస్ 2**



**ప్రజాపక్షం/ముదిగొండ:** మండలంలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అత్యధిక సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 25 గ్రామ పంచాయతీలలో వల్లభి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి బిచ్చాల భిక్షం ఎకగ్రీవం ఎన్నికయ్యారు. మిగిలిన 24 పంచాయతీలలో కాంగ్రెస్ 16, సిపిఎం 6, బిఆర్ఎస్ 2 స్థానాలు కైవసం చేసుకున్నాయి. కట్టకూరు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు, కమలాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి అంజయ్య, ఖానాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మి , గంధసిరి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి రామారావు, గొకినపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసరావు, పమ్మి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి మాధవరావు, పెద్దమండవ కాంగ్రెస్ అభ్యర్థి కొటిరెడ్డి, బాణాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి సంధ్యానాయక్, మల్లారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిని పావని, మాధాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిని నాగమణి, ముత్తారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిని మమత, మేడేపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి జగన్నాథం, యడవల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిని భారతమ్మ, వనం వారి కృష్ణాపురం కాంగ్రెస్ అభ్యర్థిని సరళ, వెంకటాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి బాలచందర్, సువర్ణాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి నాసరయ్యలు విజయం సాధించారు. అమ్మపేట గ్రామ పంచాయతీ సిపిఎం అభ్యర్థిని భద్రమ్మ, చిరుమర్రి గ్రామ పంచాయతీ సిపిఎం అభ్యర్థి రాంబాబు, మల్లన్నపాలెం గ్రామ పంచాయతీ సిపిఎం అభ్యర్థి వెంకటేశ్వర్లు, యడవల్లి లక్ష్మీపురం పంచాయతీ సిపిఎం అభ్యర్థిని స్వాతి, వల్లాపురం గ్రామ పంచాయతీ సిపిఎం అభ్యర్థిని కవితలు విజయం సాధించారు. పండ్రేగుపల్లి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ అభ్యర్థిని స్వర్ణలత, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ అభ్యర్థిని సలీమున్నీసాభేగంలు విజయం సాధించారు.

## సిపిఐ నేతలను కలిసిన పడమటి తండా సర్పంచ్




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం రూరల్ మండలం పడమటి తండా సర్పంచ్ బోడ భీమా నాయక్ సోమవారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో సిపిఐ నేతలను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. విజయానికి సిపిఐ చేసిన కృషి మరువలేనిదని ఈ సందర్భంగా బోడ భీమా నాయక్ తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ లు మాట్లాడుతూ ప్రజల ఆశలకు అనుగుణంగా పడమటి తండా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, సంక్షేమ కార్యక్రమాల అమలులోనూ ముందు వరుసలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పడమటి తండాకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అమరజీవి ఆంధ్ర రాష్ట్ర సాధించిన మాన్యుల పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకుని ఆర్యవైశ్యులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, మైలవరపు వీరభద్రం, మాధవరపు నాగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్మోహన్ రావు, పల్లపోతుల ప్రసాద్, నేరెళ్ల శ్రీనివాసరావు, మాధవరపు రమేష్, సత్యనారాయణ, చక్రధర్, వేముపల్లి ప్రసాద్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## మడుపల్లి హైస్కూల్‌లో మాక్ పోలింగ్



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మడుపల్లి హైస్కూల్‌లోని విద్యార్థుల ఆధ్వర్యంలో సర్పంచ్, ఐదు వార్డులతో మోడల్ గ్రామపంచాయతీ ఎన్నికల మాక్ పోలింగ్ నిర్వహించారు. సోమవారం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులంతా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటర్లుగా వ్యవహరిస్తున్న మిగతా విద్యార్థులను ఆకట్టుకునేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నమూనా ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పాఠశాల హెచ్‌ఎం తోట నర్సింహారావు ఎన్నికల ప్రక్రియను పరిశీలించి పర్యవేక్షించారు. పోలింగ్ అనంతరం యధావిధిగా కౌంటింగ్ ప్రక్రియను కూడా కొనసాగించి గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించారు. ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా నిలిచే గ్రామాలకు గ్రామ సర్పంచ్ అలాగే వార్డు సభ్యులు కీలకపాత్ర నిర్వహించడం ద్వారా ప్రభుత్వం చేపట్టే అనేక అభివృద్ధి కార్యక్రమాలు లబ్ధిదారులకు చేర్చటంలో మంచి కృషి చేస్తారని, విద్యార్థులంతా గ్రామపంచాయతీ ఏర్పాటు, ఉపసర్పంచ్ ఎన్నిక తదితర అంశాలను సులువుగా అర్థం చేసుకునేలా ఈ మాక్ పంచాయతీఎన్నికలుతోడ్పడుతుందనిహెచ్‌ఎంతెలిపారు.కార్యక్రమంలోఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షైన్ హైస్కూల్‌కు స్కూల్ ఎక్సలెన్స్ పురస్కారం




**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్‌లోని షైన్ హైస్కూల్ హైద్రాబాద్ హైటెక్స్‌లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ నిర్వహించిన 6వ జాతీయ ఎడ్యూకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో 2025 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్సర్ పాషా, ప్రిన్సిపాల్ శ్వేత స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. విద్యార్థుల విద్య పట్ల అంకితభావంతో పనిచేస్తున్నందుకు గాను పాఠశాలలో విద్యార్థులు పలు విద్య వనరులతో పాటు విద్య అందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించింది. ఈ సంద్భంగా కరస్పాండెంట్ అన్సర్ ఫాసా మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు అందచేసిన బ్రెయిన్ ఫీడ్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. షైన్ హైస్కూల్‌కు ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల డైరెక్టర్ లాల్ మహమ్మద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలు పాఠశాలల కరస్పాండెంట్‌లు అభినందనలు తెలిపారు.

## ఆకస్మికంగా బోనకల్ పిహెచ్‌సి సందర్శన



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల కేంద్రం బోనకల్ పిహెచ్‌సిని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వేణుమాధవరావు సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పిహెచ్‌సిలో జరుగుతున్న కాన్పుల వివరాలను స్టాఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని నేషనల్ హెల్త్ ప్రొగ్రామ్స్ సంబంధించిన రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. వ్యాక్సిన్ నిల్వ ఉంచు గది, టెంపరేచర్ మెయింటైన్ చేసే రికార్డును తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఆ సమయంలో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిహెచ్‌సి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, ఆసుపత్రివేళల్లో వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతిరోజు బయోమెట్రిక్ అటెండెన్స్‌ను తప్పనిసరిగా ప్రతిఒక్కరూ వేయాలని సూచించారు. ముందుగా అసంక్రమిత వ్యాధుల పట్ల రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పొదెంను కలిసిన నూతన సర్పంచులు



ప్రజాపక్షం/అశ్వాపురం: స్థానిక సంస్థల ఎన్నికల్లో మల్లెలమడుగు సీతారామపురం పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా గెలుపొందిన మచ్చ నరసింహారావు, సబ్కా పిచ్చయ్యలు మండల పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో భద్రాచలం మాజీ ఎంఎల్ఎ, అటవీ శాఖ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్యను భద్రాచలం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన వారిని సన్మానించి కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకున్న వారికి అన్యాయం చేయ్యదని, పార్టీనీ నమ్మినవారికి గుర్తించి పదవులు ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. ఈసందర్భంగా మండల పార్టీ నాయకత్వంను, మల్లెలమడుగు కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించారు. రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇదే ఊపుతో ఎక్కవ సీట్లను గెలుచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తూము పెద్ద రాఘవులు, ఆవుల రవి, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, మనది వెంకన్న, మనది సైదుల, పద్దం నరసింహారావు, గొడ్ల నాగేశ్వరరావు, కుంజ భాస్కర్, వేముల వెంకటేష్, వంగూరి మధు, వార్డు మెంబర్ కోరం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వార్డు మెంబర్లకు సత్కారం



ప్రజాపక్షం/బూర్గంపాడు: ముసలమడుగు గ్రామ పంచాయితీలో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలిచిన ఉసిల్ల నరేష్, కణితి నాగరాజు, కణితి వెంకన్న, జెట్టి కవిత నలుగురు వార్డు మెంబర్లని మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఘనం సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు పోడియం నరేందర్, మాజీ సర్పంచ్ కుర్సం వెంకటరమణ, వెంకన్న దంపతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**టేకులచెరువు గ్రామ పంచాయితీ అభ్యర్థులకు సన్మానం...**

టేకులచెరువు గ్రామ పంచాయితీలో ఈనెల 11న జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోళ్ల సైదమ్మ, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు ఘనంగా సత్కరించి, స్వీట్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుపై సాగరా.. ఆ గెలుపే నీదిరా..

**-అంగవైకల్యానికి ఐతే ఏంటి.. ఆత్మవిశ్వాసం ఉందిగా.**
**-రెండు చేతులు లేకపోయిన ఈతలో ధీరుడు..**



ప్రజాపక్షం/మణుగూరుః అశ్వాపురం మండల పరిధిలో గల మారుమూల గ్రామమైన కుమ్మరి గూడెం కు చెందిన పర్సిక రాములు తను రెండవ తరగతి చదుతున్నపుడు విద్యుత్ షాక్ తో రెండు చేతులు కోల్పోయాడు. తన ఇంటి నుండి చూడగానే కనబడే గోదావరిలో ఈత కొట్టే వారిని చూడగానే ఆయనకు కూడా ఈత కొట్టాలని అనిపించేది. ఎలాగైనా ఈత నేర్చుకోవాలనే ఆయన సంకల్పం ముందు అంగవైకల్యం చిన్నపోయింది. ఇప్పుడు గోదావరి అవతల ఇవతల ఒడ్డు అవలీలంగా ఈద గలడు. ముమ్ముందు ఈత పోటీలో పతకం సాధించాలనేది ఆయన లక్ష్యమట.

## ప్రజా సేవకులనే గెలిపించండి



ప్రజాపక్షం/జూలూరుపాడుః కొమ్ముగూడెం గ్రామపంచాయతీ సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, వార్డ్ మెంబర్లను గెలిపించాలని కోరుతూ తుది రోజుసోమవారం ప్రచారం భాగంగా పంచాయతీ వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ప్రసంగిస్తూ ప్రచారంలో అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వస్తుందన్నారు. పంచాయతీ వ్యాప్తంగా మంచినీటి సమస్య, డ్రైనేజీ, రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని సమస్యల పరిష్కారంలో గత పాలకవర్గం వైఫల్యం చెందిదని పేరుకే రాజకీయాలకు అతీతంగా అంటునప్పటికి అధికార, పక్షపార్టీలు జనరల్ ఎన్నికలను మరిపిస్తున్నవని డబ్బు, మద్యాన్ని విచ్చలవిడిగా పంపిణిచేస్తున్నవని ఈ మద్యం ప్రభావంతో ఆరోగ్యాలు చెడిపోవటమే కాక, రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలను సైతం పోగొట్టు కోవలసి వస్తుందని ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా నిరంతరం ప్రజల కోసమే పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి బానోతు మోతి, వార్డు మెంబర్లు పార్టీ నాయకులు భానోత్ ఇస్రా నాయక్, బిచ్చు, రూప, రవి, శంకర్, రమేష్ చిన్ని, రేణుక, భారతి, పార్వతి, జయ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఓట్ల పండుగ..!

**-చలిలో వేడెక్కుతున్న రాజకీయాలు**
**-అభ్యర్థుల్లో ఆందోళన.. ప్రలోభాల పర్వం**
**-సర్పంచ్ లక్ష్యం కోసం.. లక్షల్లో ఖర్చులు**

ప్రజాపక్షం/జూలూరుపాడుః చలికాలంలో గ్రామపంచాయతీ ఎన్నికల రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఓటర్ల పండుగ వచ్చిందంటే చాలు, అభ్యర్థులకు ఓటర్లంటే ఎక్కడ లేని ప్రేమ మొదలవు తుంది. అభివృద్ధి చేస్తాం, ఆదరించండి అంటూ ప్రతి అభ్యర్థి ప్రతి ఇంటి తలుపులు తట్టుతూ చేరుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంబాలు, స్థానిక సమస్యలను పరిష్కరించడం, నిజాయితీతో కూడిన అభివృద్ధి ప్రజలకు సమర్థమైన పాలన ఇవి సర్పంచ్ పదవికి అసలు విధులు, కానీ, ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాసామ్య విలువలకు మాయమైన మచ్చగా మారుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. నెలకు పది వేలు రాని సర్పంచ్ పదవి కోసం అభ్యర్థులు లక్షల రూపాయల ఖర్చుపెట్టి నిలబడుతున్నారు. పదవి వ్యాపారమైపోయింది. ఓటరు సంతలో సరుకైపోయాడు. ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు మకాం వేసి గ్రామాల వారీగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. తమపార్టీ తరపున ఒక్కడే బరిలో ఉండేలా కార్య కర్తలు, ముఖ్య నేతలను సమన్వయ పరుస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ నేతలు చేస్తున్న ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. తమ బలపరిచిన అభ్యర్థులు గెలిచేలా వ్యూహాలు రచిస్తున్నారు. ప్రజల్లో బలమైన వ్యక్తిగా భావిస్తే చాలు, పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పేస్తున్నారు.

**పల్లెల్లో ఓటర్లకు నోట్ల ఎర..**

**ఉదయం ప్రచారాలు, సాయంత్రం పంపిణీ....**

సర్పంచ్ కుర్చీ కోసం అభ్యర్థులు ఓటర్లకు నోట్లు, సుక్క ముక్క ఎర వేస్తున్నారు. ఉదయం పూట ప్రచారం నిర్వహిస్తూ రాత్రి వేళల్లో ఊరు బయట తోటల్లో కార్యకర్తలకు దావత్‌లు నిర్వహిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎవరిని కదిలించినా ప్రలోభాల మాట. ఎన్నికల నియమావళికి విరుద్ధమైన నగదు పంపిణీపై నిఘా ఉన్నప్పటికీ, ఓటర్లకు నగదు పంపిణీని అడ్డుకోలేకపోతోంది. పోలింగ్ కి రెండు రోజులే సమయం ఉండటంతో, ఇప్పటికే వివిధ గ్రామాల్లో ఉపాధి కోసం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లను అభ్యర్థులు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్లు చేసి మాట్లాడటం, నివసిస్తున్న ప్రాంతానికి వెళ్లి మర్యాదలతో ఓటర్లను గెలిపించాలని వేడుకోవడం. రవాణా ఖర్చులకు, ఓటుకు కలిపి వెయ్యి నుండి 2000 రూపాయల చొప్పున డబ్బులు ఇవ్వబడ్డట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఇప్పటికీ ఆయా గ్రామాల్లో ఒక రౌండ్ సుక్కా, ముక్కా పంపిణీ జరిగిందని జోరుగా ఆరోపణలు వినిపిస్తు న్నాయి. పోలింగ్ ముందు రోజు లోకల్ గా ఉన్న ఓటర్లకు




ఓటుకు నోటు 500 నుంచి 2000 వరకు సుక్కా ముక్కా పంపిణీ చేస్తారని ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఒక్కొక్క గ్రామంలో అన్ని పార్టీలు కలసి సుమారు 40 నుంచి 50 లక్షల రూపాయల ఖర్చు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**ఓటుకు నోటు.. చుక్కా ముక్కా..**

ఓట్ల కోసం పంపిణీకి లక్షల్లో ధనం వెచ్చి స్తున్నారు. నీతి, నిజాయితీ, సేవా భావనకు కొలమానం కాకుండా, డబ్బుతో గెలిచే క్రీడగా మారింది. ఉదయం ప్రసంగాలు, సాయంత్రం కల్లు బైర్లు కమ్మే పంపిణీ. ఓటు హక్కును అమ్ముడుపోయే వస్తువుగా మార్చడం సాధారణం అయిపోయింది. నోరుతో చెప్పినవాడు కన్నా చేతికి ఇచ్చిన వాడు ఎక్కువ పని చేస్తాడని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**పేదవాడికి రాజకీయ దారులు మూత...**

లక్షల్లో ఖర్చులు చూసి నిజాయితీ, సేవా భావం కలిగిన పేద అభ్యర్థులు ముందుకు సాగలేని పరిస్థితి. పైసలు ఉన్నోడికి పదవులు, పేదవాడికి అందని ద్రాక్ష లాగా మారింది. పదవిలోకి రాగానే పెట్టుబడిని తిరిగి రాబట్టే ప్రయత్నాలు మొదలువుతాయి. గ్రామాభివృద్ధి పనులు పక్కన పెట్టి, కాంట్రాక్టులు, కమిషన్లు, వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యత. ఫలితంగా, పదేళ్లపాటు గ్రామాలు సమస్యల మురికి గుంటలో ఉండిపోతాయి.

**ప్రజల ఓటే వజ్రా ఆయుధం...**

ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిన ఓట్ల నోట్ల పండుగను అడ్డుకునే శక్తి సామాన్య ఓటరు మాత్రమే. ఒక నిర్ణయం గ్రామం యొక్క ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఓటు కేవలం వ్యక్తిని ఎన్నుకునే సాధనం కాదు. గ్రామాభివృద్ధిని నిర్ణయించే ఆయుధం, ప్రలోభాలకు, చుక్క ముక్క నోటు, వాగ్దానాలకు మోసపోకూడదు. అభ్యర్థిలో నిజాయితీ, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన వారిని ఎంచుకోవాలి. ఓటు చాలా విలువైనది. డబ్బు విలువైనది కాదు. ప్రలోభాలకు లొంగకుండా, వివేకంతో ఓటు వేయడం మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుంది.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో సర్పంచ్‌లు వీరే..



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికలు ఈనెల 14న నిర్వహించారు. మొత్తంగా 10 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. అందులో 10 సర్పంచులు, 98 వార్డులు ఎన్నుకున్నారు. మండలం మొత్తం ఓటర్ల సంఖ్య 16,932కాగా వీటిలో పురుషులు 8363, స్త్రీలు 8569 మంది ఉన్నారు. ఇప్పటికే గుంపెన గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధారబోయిన నరసమ్మ, ఊటుపల్లి గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ పార్టీ వాడే వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మిగిలిన 8 గ్రామ పంచాయితీలకు సర్పంచులకు, 80 వార్డులకు గాను ఎన్నికలను నిర్వహించారు. మొత్తంగా 14878 మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా, 12685 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం మొత్తంలో 85.20శాతం పోలింగ్ నమోదు అయింది. అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు అర్హత పత్రాలను అందించారు. అన్నపురెడ్డిపల్లి సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి లకావత్ లక్ష్మీ, నరసాపురం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతిని నీల, పెంట్ల గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కారం శివ, అబ్బుగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కురం రాములు, గుంపెన గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దారబోయిన నర్సమ్మ, ఊటుపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాడే వెంకటేశ్వర్లు, భీమునిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కీసరి కృష్ణయ్య, పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సున్నం నాగభూషణం, మర్రిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ్రు సృజన, తొట్టిపంపు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి సున్నం సంఘవిలు ఎన్నికైన్నారు. ఈనెల 18 నుండి వారి వారి గ్రామ పంచాయితీలలో కొలువుదీరి గ్రామ పాలన కొనసాగించనున్నారు. మండలంలో 10 గ్రామ పంచాయితీలో 6 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొనగా, రెండు స్థానాలనుబిఆర్ఎస్,రెండుస్థానాలనుస్వతంత్రఅభ్యర్థులను గెలుచుకున్నారు.

# పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం..!

**-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ**
**-ఓటర్లు, మీడియాకే నిబంధనలు**
**-అక్రమాలకు అడ్డు చెప్పని అధికారులు**
**-ఎన్నికల కోడ్ బెల్ట్ దుకాణాలకు వర్తించదా**

ప్రజాపక్షం/సత్తుపల్లిః గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతున్నది. సర్పంచ్ అభ్యర్థులు పోటీపోటీగా దావత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి నానా పాట్లు పడుతున్నారు. తెల్లవారుజామునే ఇంటి తలపులు తట్టి నిద్ర లేపుతున్నారు. వరుసలు పెట్టి పలకరిస్తున్నారు. సత్తుపల్లి మండలంలో 21 పంచాయితీల్లో ఎన్నికలు జరుగుతుండగా ఈ 21 పంచాయితీల్లోని బెల్ట్ షాపులు 24 గంటలు తెరచుకునే ఉంటుండటంతో గ్రామాల్లోని మందు బాబులు రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులలో మద్యం ఏరులై పారుతున్నా అటువైపు కన్నెత్తి చూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవవహరిస్తున్నారని పల్లె ప్రజలంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నా, అధికారులు వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించటం లేదని, అధికారుల నిద్ర, మాముళ్ళ మత్తులో జోగుతుంటే అందినదే అదునుగా భావించి బెల్ట్ షాప్ నిర్వాహకులు ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు మద్యాన్ని విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. మీడియాకే నిబంధనలు పల్లెల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు, ఓటుకు నోటు పంపకలు జరుగుతున్నా అధికారులకు కాని పోలీస్ శాఖ వారికి కనిపించడం లేదు. అక్కడ కనిపించని నిబంధనలు మాత్రం ఓటర్లు, మీడియా మిత్రుల వద్దకు రాగానే అధికారులకు పక్కాగా నిబంధనలు గుర్తుకు వస్తున్నాయి. ఎన్నికలు జరిగే ప్రదేశాల వద్దకు మీడియా మిత్రులు వార్త కవరేజ్ కోసం వెళ్శితే నిబంధనలు గుర్తు పెట్టుకునే అధికారులు ఎన్నికల జరుగుతున్న సమయంలో పట్టణాల్లోని వైన్, బార్ షాపులు, పల్లెల్లోని బెల్ట్ షాపులు మూయించాలనే నిబంధనలు మాత్రం తుంగలో తొక్కుతున్నారు. ప్రతి కిరాణా కొట్టులో గ్రామాల్లో పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ లు ఏర్పాటు చేసుకుని బీర్లు విక్రయిస్తున్నారు. వైన్‌షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. మద్యం తాగి చాలామంది ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.




**ఎనీ టైం మందు..**

సత్తుపల్లి మండలంలోని ప్రతి పల్లెల్లోని బెల్ట్ షాపులన్నీ ఎనీ టైం మందు అనే పద్ధతిలో నడుస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మందుబాబులకు మద్యం దొరుకుతోంది. తెల్లవారుజామున గ్రామాల్లో తిరిగి బెల్ట్ షాపులకు మద్యాన్ని డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే కాకుండా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం వ్యాపారులు కొత్తగా అప్పులు ఇచ్చి మద్యం అమ్ముతున్నట్లు సమాచారం. ఇవన్నీ సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఎక్సైజ్ అధికారులు, పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టి పల్లెల్లోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి బెల్ట్ షాపుల్లోని మద్యాన్ని స్వాధీనం చేసుకోవాలని, లేదంటే హోరాహోరీగా సాగుతున్న పల్లె పోరు బెల్ట్ షాపుల పుణ్యమాని రక్తం చిందించేలా కనిపిస్తుందని పల్లె వాసులు వాపోతున్నారు. తక్షణమే ఎన్నికల అధికారులు గ్రామాల్లో నిఘాను పటిష్టపరిచి ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కోరం



ప్రజాపక్షం/ఇల్లందు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఇల్లందు ఎంఎల్‌ఎ కోరం కనకయ్య అన్నారు. సోమవారం ఇల్లందు మండలంలోని మాణిక్యారం, పోలారం, కొమరారం, బోయతండా, మామిడిగూడెం, విజయలక్ష్మీ నగర్, తిలక్‌నగర్ గ్రామ పంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థుల కొరకు విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎంఎల్‌ఎ కోరం కనకయ్యకు సాంప్రదాయ నృత్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో మన ప్రభుత్వం ఉందని, మీరు ఎంఎల్‌ఏగా అఖండ మెజార్టీతో గెలిపించిన నేను ఉన్న ఇక్కడ ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఇక్కడ పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎంఎల్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మీ వద్దకు వస్తే మీకు ఓటు వేస్తే ఏం అభివృద్ధి చేస్తారో అని ప్రశ్నించండి అని తెలిపారు. గత పది సంవత్సరాలుగా రాని రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చామన్నారు. తిలక్‌నగర్, విజయలక్ష్మీ నగర్ గ్రామ పంచాయితీలో కొంత భాగం ఓసి నిర్వాసిత ప్రాంతంగా ఉందని నిర్వాసితులకు సింగరేణి సంస్థ నుండి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తామని, మిగిలిన రెవెన్యూ భూమికి పట్టాలు ఇప్పిచ్చి వారి సొంతం చేస్తామని, భూములు కోల్పోయిన వారికి సింగరేణి సంస్థ నందు ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియుసి ద్వారా నిర్వాసితులకు మెరుగైన సౌకర్యాలు, మంచి ప్యాకేజీ వచ్చే విధంగా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఎట్టి హరికృష్ణ, మధు, నీలపు రమేష్, జాఫర్, జీవి భద్రం, సిపిఐ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు, ఉడుత ఐలయ్య, బొల్లి కొమరయ్య, కమటం చంద్రకళ, పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

ప్రజాపక్షం/బూర్గంపాడు:పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామ పంచాయితీలో పైలెట్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును లబ్దిదారులు పద్మ, శ్రీనివాసరావు దంపతుల ఇంటి గృహప్రవేశానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తాటి లక్ష్మీ తో పాటు ఆయనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ముందుగా వారు నూతన గృహ ప్రవేశాన్ని లబ్దిదారులతో కలిసి చేశారు. అనంతరం లబ్దిదారులకు సర్పంచ్ తాటి లక్ష్మీ, వీరాంజనేయులు దంపతులు నూతన వస్త్రాలను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు రానున్న మూడు సంవత్సరాలలో దశల వారీగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేత మంజూరు చేయిస్తామని తెలిపారు. గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 135 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని కొన్ని పూర్తి కావడం జరిగిందని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. త్వరలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇళ్లను స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుచే ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.



ఈకార్యక్రమంలో సోంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నస్కూరి లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీ నారాయణరెడ్డి, వార్డు మెంబర్ బోరెం గాయత్రి, నాయకులు పండగ రాములు, పండగ వెంకటేశ్వర్లు(చెన్నం), బోరెం మోహన్‌రావు, బర్ల అచ్చయ్య, చారుగండ్ల నరసింహారావు, పండగ వెంకటి, బోరెం శ్రీను, చారుగండ్ల రామారావు, యువజన నాయకులు నస్కూరి క్రాంతి కుమార్, బోరెం సంపత్ కుమార్, పెంకే నాగేంద్రబాబు, బోరెం రవి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆళ్లపల్లి మండలంలో పోటీ చేస్తున్న సిపిఎం, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సోమవారం ఆళ్లపల్లి, మర్కోడు, నడిమిగూడెం పంచాయితీలలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు పార్టీల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఆళ్లపల్లి పంచాయితీలో బిఆర్ఎస్ బలపరుస్తున్న సిపిఎం పార్టీ తొమ్మిదో వార్డ్ అభ్యర్థి మహమ్మద్ ఫయామ్, నడిమిగూడెం పంచాయితీలో ఆరో వార్డు అభ్యర్థి బొమ్మల కనకరాజు, మర్కోడు సర్పంచ్ అభ్యర్థి పాయం సత్యవతిలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లకు విజ్ఞప్తులు చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు జలాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్‌కె బాబా, హాఫీజ్, ఖయోం, ప్రవీణ్, రాంబాబు, రామకృష్ణ, బొమ్మల కనకరాజు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ప్రచారం



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి, ఆళ్లపల్లికి చెందిన ఎస్‌కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మెస్సు మమత గెలుపే లక్ష్యంగా ఆళ్లపల్లి గ్రామ పంచాయితీలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెస్సు మమతను గెలిపిస్తే పంచాయితీ అభివృద్ధి ఏ విధంగా చేస్తామో, పలు వరాల జల్లు కురిపించారు. తిరుగులేని పాషా నాయకత్వానికి పంచాయితీ ప్రజలు నీరాజనాలు పలికారు. ఆయన స్ఫూర్తిగా తీసుకుని ఆళ్లపల్లి పంచాయితీ యువత, అదే విధంగా ప్రచారంలో యువతని ఆకర్షించారు. ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ మండల నాయకులు, కార్యకర్తలు, పాషన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి



ప్రజాపక్షం/గుండాల : మండల అభివృద్ధి జరగాలంటే స్థానిక పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ సర్పంచి అభ్యర్థులను గెలిపించాలని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక పంచాయితీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని గుండాల సర్పంచి అభ్యర్థి బీకోజి, పడుగోనిగూడెం సర్పంచి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని దీనిత తో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి జరగాలంటే సర్పంచులే మూల స్థంబాలని గుర్తు చేశారు. మండల కేంద్రంలో సంట్రల్ లైటింగ్‌తో పాటు, సైడ్‌డ్రైన్లు, పిహెచ్‌సిని ముప్పైపడకల ఆసుపత్రికోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా పార్టీ కార్యకర్తలు మండల కేంద్రంలో ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సర్పంచి అభ్యర్థులు , వార్డు సభ్యులు నాయకులు ఖదీర్, ముత్తయ్య, అశోక్, వాజీద్, రాజేష్, కిరన్ ,కాసీం తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలతో కాలయాపన



గుండాల/ప్రజాపక్షం : పినపాక నియోజకవర్గంలో గుండాల పాలకవర్గ పార్టీలు అభివృద్ధి చేస్తామని మాయ మాటల వాగ్దానాలే తప్పా చేసింది శూన్యమని ఎన్డి పార్టీ మాజి సర్పంచి కోరం సీతారాములు అన్నారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజకవర్గంనుండి గుండాలకు సరైన రహదారికూడలేదని విమర్శించారు. మండల సమస్యలు అనేక దఫాలుగా తీసుకెల్లిన పరిష్కారం చేయలేదని ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో కమ్యునిస్టు పార్టీలపై నిరాదార ఆరోపనలు చేయడాన్ని ఖండించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు ఒక్కటికూడ పూర్తి కాలేదని , ఇందిరమ్మ ఇండ్లలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో న్యూడెమోక్రసి పార్టి కి ప్రజలు పట్టం కట్టాలని , సర్పంచి అభ్యర్థులను, వార్డు సభ్యులను మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళి



ప్రజాపక్షం/మణుగూరుః స్వాతంత్ర సమర యోధులు, ఆంధ్ర రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వాసవి నగర్ లోనీ ఆయన విగ్రహానికి సోమవారం నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్, వనితా వైభవం అధ్యకులు శ్యామ్, అంజలి తదితరులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు దోసపాటి నాగేశ్వరరావు, వాసవీ క్లబ్ ప్రతినిధులు కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నరసింహారావు, చిటూరు శేషు బాబు, మోహన్ రావు, స్వరాజ్యం, ఇందుమతి ఉన్నారు

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం





ఎమ్మెల్యే మట్టా రాగమయి

ప్రజాపక్షం/సత్తుపల్లి: అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలంతా ఆలోచించి అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పట్టం కట్టాలని ఓటర్లకు పిలుపునిచ్చారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్. సోమవారం సత్తుపల్లి మండలంలోని తాళ్ళమడ, బేతుపల్లి, గంగారం, పాకలగూడెం, కిష్టాపురం, తుమ్మూరు, కొత్తూరు, గౌరిగూడెం, సిద్ధారం, సదాశివుని పాలెం తదితర పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికలలో భరిలో నిలిచిన అభ్యర్థుల గెలుపును కోరుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రాగమయికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 17న జరగనున్న ఎన్నికలలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత 15 ఏండ్లుగా అభివృద్ధి కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసిన పంచాయితీలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం చిరునవ్వులు చిందిస్తున్నాయన్నారు. గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత కరెంట్, సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి పేదల బతుకుల్లో హస్తం పార్టీ మార్పులు తీసుకొచ్చిందన్నారు. రానున్న రోజులలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలగుళ్ళ నరసింహారావు, గంగారం అభివృద్ధి ప్రదాత, సీనియర్ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి, కమల్ పాషా, సర్పంచ్ అభ్యర్థులు రేవతి, జోగారావు, చిట్టిరావు, శ్రీనివాసరావు, దుర్గ, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ గంగారావుకు వినతి





ప్రజాపక్షం/వైరా: వైరా మండలం స్టేజిపినపాక గ్రామ రైతులు యువత రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు విషయంలో బిల్లులు ఆలస్యం చేయవద్దని సోమవారం వైరా మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావున కలిసి వినతిపత్రం అజేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో 8 లారీలకు సంబంధించిన బిల్లులు రిలీజ్ చేయకపోవడంతో స్టేజిపినపాక యూత్, గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి కృష్ణారావు సూచనతో ఉప సర్పంచ్ గుడిపూడి రణధీర్ ఆధ్వర్యంలో ఏవో దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్ సమస్యను కలెక్టర్‌కి తీసుకొని వెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించలని వారు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ గంగారావు మాట్లాడుతూ రైతుల సమస్యలను నిత్యం పరిష్కరిస్తామని రైతులకు ఎక్కడ ఇబ్బంది రాదని రైతుల కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక గ్రామ రైతులు, పినపాక యూత్ సభ్యులు ఉప సర్పంచ్ గుడిపూడి రణధీర్, తుమ్మలపపల్లి లక్ష్మణ్, చల్లగుండ్ల హరిబాబు, చెరుకూరి సతీష్, బోడేపూడి వినయ్‌కుమార్, సంతగని పూర్ణచంద్ర, నల్ల సాయి, నిఖిల్, తన్నీరు సాగర్, చౌదరి పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వరుని వ్రత కల్ప శ్రీ పుష్పయాగం



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ వకుళ మాత స్టేడియంలో సోమవారం శ్రీ పుష్పయాగ సహిత శ్రీ వెంకటేశ్వర వ్రత కల్ప ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో వేకువ జాముననే స్వామి వారికి వేదపండితులు సుప్రభాత సేవ నిర్వహించారు. స్వామి వారి నిత్య కళ్యాణంలో భాగంగా మాంగల్య ధారణ తలంబ్రాల వేడుకను అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. సోమవారం ఏకాదశిని పురస్కరించుకుని శ్రీ వకుళ మాత స్టేడియంలో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి వివిధ రకాలైన పుష్పములతో పుష్పయాగం ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ వేద పండితుల ఆధ్వర్యంలో జరిగింది. పుష్పయాగం పూజ అనంతరం భక్తులచే సామూహికంగా మొట్టమొదటిసారిగా శ్రీ వెంకటేశ్వర వ్రత కల్పం అత్యంత వైభవంగా నిర్వహించటం జరిగింది. శ్రీ పుష్పయాగ వ్రత కల్పం భక్తులను ఎంతగానో ఆకట్టకుంది. ఈ పూజా కార్యక్రమం జమలాపురం శ్రీ వెంకటేశ్వరుని వైభవాన్ని రెట్టింపు చేసింది. ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మలకుమారి దంపతులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శించుకుని శ్రీ వెంకటేశ్వర పుష్పయాగ వ్రత సంకల్పం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఎస్, సిపిఎం ప్రజాప్రతినిధులకు సన్మానం



ప్రజాపక్షం/ బోనకల్ : ఈ నెల 11వ తేదీన తొలి విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన టిఆర్ఎస్, మిత్ర పక్షం సిపిఎం సర్పంచ్‌లను, వార్డు సభ్యులను బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పిటిసి లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు. బోనకల్‌లోని గండపులేని సుధాకర్‌రావు నివాసంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లను, వార్డు సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీజెడ్పిటిసి బాణోతు కొండ, తన్నీరు పుల్లారావు, కొనకంచి నాగరాజు, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, షేక్.సయ్యద్, మదర్ సాహెబ్, తోటకూర అనంతరాములు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పోలీస్ భారీ బందోబస్త్

ప్రజాపక్షం/పెనుబల్లి: బుధవారం జరగనున్న పంచాయితీ మూడో విడత ఎన్నికల్లో పెనుబల్లి మండలంలో 30 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా పెనుబల్లి మండలంలోని కొన్ని గ్రామాలను వియం బంజర పోలీస్ సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండలంలో ఇద్దరు ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు సిబ్బంది మొత్తం 300 మందిని ఉపయోగిస్తున్నట్టు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ముఖ్యంగా లంకపల్లి, రామచంద్రపురం, రామచంద్ర బంజర,చింతగూడెం గ్రామాలలో సంఘ వ్యతిరేక శక్తులు గ్రామాలలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే పోలీసులు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# సిపిఐ కార్యకర్త రాంబాబు మృతి

**- నివాళులర్పించి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలనా**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని ముత్తగూడెంకు చెందిన సిపిఐ కార్యకర్త బండ్ల రాంబాబు(48) గుండెపోటుతో ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బూర నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మొహ్మద్ గౌస్ పాష, ఏఐఎస్ఎఫ్ ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి బూర మనోజ్, యువజన సంఘం నాయకులు గూడా వీరారెడ్డి, జంగాల వెంకటేష్, సిపిఐ నాయకులు మోటపోతులరమేష్ పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరాలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన స్టేజిపినపాక గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన గుడిపూడి రణధీర్‌ని, 1వ వార్డు మెంబర్‌గా గెలుపొందిన తన్నీరు దివ్యని వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ జిల్లా నాయకులు శ్రీరామనేని విజయభాస్కర్, వైరా మండల కార్యదర్శి గాలి రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు కార్యదర్శిలు బొల్లేపల్లి శ్రీనివాసరావు, గుండ్ల నాగేశ్వరరావు. మోత్కూరి వెంకటేశ్వరరావు, కాంతారావు, మాదినేని రామారావు, పమ్మి అర్జున్‌రావు, అమరనేని వేణుగోపాలరావు, రమేష్, అంజి, కోట దాసు, సూర్యదేవర వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని వినతి



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి అగ్రహారం 8వ వార్డు బోడేపూడి కాలనీలో 55 వీధిలైట్లు కాలిపోయి గత నెల రోజులుగా ఆ వీధిలైట్లు వెలగకపోవడంతో ఆ సమస్యపై కాలనీవాసులు పెద్దలు వైరా మున్సిపాలిటీ కమీషనర్ గురులింగంకు వినతిపత్రాన్ని అందజేశారు. 20వ తారీఖు లోపు తప్పనిసరిగా వీధిలైట్లు వెలిగేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. పూర్ణకంటి రామారావు, కోట నాగేశ్వరరావు, ఫణితి సైదులు, కోట వెంకటేశ్వరరావు, గద్దల అనాకర్, నందిగామ మనోహర్, మరకాల కృష్ణ, వరపర్ల సంసోన్, కన్నెగంటి హుస్సేన్, షేక్ షావుద్దీన్ తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

# సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజుకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులను నాగరాజు స్నేహితులు, మిత్రమండలి సభ్యులు వారి నివాసం నందు తాటిపూడి గ్రామంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, ప్రేమ్ చంద్, గొల్లమందల విజయ్, పులి కృష్ణార్జున్, ప్రశాంత్, డేవిడ్, మాతంగి రాము, సాంబతిని లక్ష్మణరావు, మణిదీప్, పొన్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బాలును అభినందించిన కందాళ



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మం రూరల్ మండలం తీర్థాల మాజీ సర్పంచ్ తేజావత్ బాల కృష్ణను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఏదులాపురంమున్సిపాలిటీలోని సాయిగణేష్‌నగర్‌లో గల క్యాంప్‌కార్యాలయంలో సోమవారం అభినందించారు. తీర్థాలగ్రామ బిఆర్ఎస్ సర్పంచ్‌గా భూక్య శైలజశివశంకర్‌ను గెలిపిచడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు. అలాగే ఖమ్మంరూరల్ మండలంలో గెలిచిన బిఆర్ఎస్, సిపిఎం సర్పంచ్‌లు,వార్డుమెంబర్లకు శుభాకాంక్షలు, వారి గెలుపులో పనిచేసిన మిత్రపక్షాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, బిఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, ముత్యం పెద్ద కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో సిపిఐకి పూర్వవైభవం

-నాలుగు స్థానాల్లో పోటీ నాలుగు కైవసం
- గెలుపొందిన సర్పంచ్‌లకు అభినందనలు
-ఇదే స్పూర్తితో ముందుకు సాగుతాం







**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం:** గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలతో సిపిఐకి పూర్వవైభవవం వచ్చిందని సిపిఐ రాష్ట్రసమితి సమితి సభ్యులు రావుల పల్లిరవికుమార్ అన్నారు.సొమవారం మండల సిపిఐ కార్యాలయంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్,ఉపచర్పంచ్‌లు,కౌన్సిల సభ్యుల సమావేశం మండల కార్యదర్శి బొల్లోజు వేణు అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లోమండలంలో నాలుగు పంచాయితీ స్థానాలలో పోటీ చేసి నాలుగు స్థానాలు విజయం సాదించామన్నారు.ఈ విజయం కోసం కృషి చేసిన ప్రతిఒక్క కార్యకర్తకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక పై నూతనంగా ఎన్నుకున్న సర్పంచులకు మరింత భాద్యత పెరిగిందన్నారు.గ్రామంలో ఉన్నసమస్యలపై ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించి నివేదికను సిద్దం చేయాలన్నారు. ప్రతి నిత్యం ప్రజలతోఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు.గ్రామంలో ఉన్న త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలపై సమస్య ఉంటే తక్షణమే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల్లో నేటకి సిపిఐ అంటే నమ్మకం ఉందని రానున్నయంపిటిసి,జడ్‌పిటిసి ఎన్నికల్లో ఇదే స్పూర్తితో ముందుకు సాగాలన్నారు.అధికారం ఉన్నా లేకు న్న నిత్యం ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాలు చేసిన ఘనత సిపిఐకి ఉందన్నారు.ప్రస్తుత రాజకీయంగా ఎన్నో మార్పులు వస్తున్నప్పటికి కమ్యునిస్టు ల ఓటు బ్యాంక్ చెక్కు చెదరకుండా ఫదిలంగానే ఉందన్నారు. అనంతరం రావులపల్లి రవికుమారుకి సాలువ తో సత్కరించారు. ఈకార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శిలు కాక వెంకటేశ్వర్లు , తాటి పూడి రమేష్, నాయకులు నోముల రాంరెడ్డి సర్పంచ్ లు కుంజా ప్రమీల,అజ్మీర శైలజ, కుంజా కనక రత్నం, పాయ వెంకటేశ్వర్లు , ఉపసర్పంచ్ లు కాటిబొయిన లక్ష్మ య్య, బొమ్మడి, అనిత దేవి,కొర్సా, తస్యం, తాటి నాగేశ్వర రావు, గొంది నాగేశ్వరరావు, చెంచల కృష్ణ, గోరం సత్యం కుంజా సత్తి బాబు, కొర్సా అర్జయ్య, కుంజా గణేష్, వర్సా రామకృష్ణ, కొండ్రు కొండయ్య, తదితరులు పాల్గోన్నారు.

# సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకై సిపిఐ ప్రచారం



**ప్రజాపక్షం/ఇల్లందు:** విజయలక్ష్మీ నగర్, తిలక్‌నగర్ గ్రామ పంచాయితీ అభ్యర్థులు పూనెం కవిత, ధనసరి స్రవంతి గెలుపుకై కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు విజయలక్ష్మీ నగర్, తిలక్‌నగర్ గ్రామ పంచాయితీలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య మాట్లాడుతూ సిపిఐ, కాంగ్రెస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థులు పూణెం కవిత, ధనసరి స్రవంతిని అభ్యర్థులు పూణెం కవిత, ధరసరి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజయలక్ష్మీ నగర్, తిలక్‌నగర్ గ్రామ పంచాయితీలో కొంత భాగం ఓసి నిర్వాసిత ప్రాంతంగా ఉందని సింగరేణి యాజమాన్యం ద్వారా నిర్వాసిత ప్రజలకు రావాల్సిన ప్యాకేజీని ఇప్పించడానికి అధికార పార్టీకి, సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియూసికి మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. మాయ మాటలు చెప్పే పార్టీలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, దేవరకొండ శంకర్, మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి పూణేం నరేందర్, ఎట్టి హరికృష్ణ, ధరసరి రాజు, శ్రీకాంత్, తుడుం దెబ్బ నాయకులు రమణాల లక్ష్మ య్య, వట్టం కన్నయ్య, హరీష్, లక్ష్మీ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం భూగర్భ గనిలో 56వ రక్షణ పక్షోత్సవాలు



**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిని సోమవారం రక్షణ తనిఖీ బృందం సందర్శించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఏరియా జిఎం దుర్గం రామచందర్, విశిష్ట అతిథి రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ బి. సైదులు, జిఎం(ఎన్విరాన్మెంట్), కార్పొరేట్ పాల్గొన్నారు. సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని ప్రాంగణంలో ప్రాజెక్టు అధికారి వేణు మాధవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. రక్షణ తనిఖీ బృందం సందర్శన, కన్వీనర్ బి. సైదులు, జిఎం(ఎన్విరాన్మెంట్), కార్పొరేట్ నేతృత్వంలోని రక్షణ తనిఖీ బృందం కొండాపురం సందర్శించి పని ప్రదేశాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, అవగాహన కార్యక్రమాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా కార్మికులకు రక్షణపై అనేక ప్రశ్నలు అడిగి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు.

**ఆకట్టుకున్న "రక్షణ నీ బాధ్యత" నాటకం...**

సింగరేణి కళాకారులు ప్రదర్శించిన "రక్షణ నీ బాధ్యత" లకు నాటిక అతిథులను ఆహ్వానితులను కార్మికులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రత్యేకించి ముఖ్య అతిథి ప్రశంసలు అందుకుంది. అనంతరం రెస్క్యూ టీం ఆధ్వర్యంలో ఎవరికైనా ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు ప్రాణాపాయం నుండి తప్పించేందుకు నిర్వహించే ప్రథమ చికిత్సలో భాగంగా సిపిఆర్ ప్రదర్శన అందరిలో అవగాహన పెంచే విధంగా సభ్యులు డెమో నిర్వహించారు. తనిఖీ బృందంలో సభ్యులు ప్రముఖ సింగరేణి వైద్యులు డాక్టర్ టి. సురేశ్ అడిగిన పలు ప్రశ్నలకు వారు సరైన సమాధానం ఇచ్చి తనిఖీ బృందం అభినందనలు అందుకున్నారు. కొండాపురం భూగర్భగనిలో ప్రమాదాల నివారణకు, ఎస్ఓపి, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలులో చేపడుతున్న చర్యలపై తనిఖీ బృందం నిశితంగా పరిశీలించారు.రక్షణ పక్షోత్సవాల సందర్భంగా కొండాపురం గని ప్రాంగణం ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో భాగంగా చివరిగా కొండాపురం గని ఉద్యోగులు రక్షణ తనిఖీ బృందం కన్వీనర్‌ని, సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే పలు పోటీలలో పాల్గొన్న విజేతలుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కళాకారులకు, పనిలో అత్యంత నైపుణ్యత ప్రదర్శించిన ఉద్యోగులకు కూడా అతిథుల చేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు, డిజిఎం(పర్సనల్) అండ్ అధికార ప్రతినిధి ఎస్. రమేష్, ఇంచార్జ్ ఏరియా ఇంజినీర్ వీరభద్రుడు, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్, మేనేజర్ కొండాపురం పి. నరసింహ రావు, ఏఐట్‌యూసి నాయకులు మేకల ఈశ్వర్, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు వి. మధన్ నాయక్, రక్షణ తనిఖీ బృందం సభ్యులు ఈ. పి. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, క్రే. వెంకట శ్రీను, బి. మహేందర్, ఎం. సునిల్ కుమార్, టి. సురేశ్, కే.వెంకట స్వామి, పి. సందీప్, కే. నాగ మోహన్, అధికారులు సేఫ్టీ అధికారి మధు బాబు, సంక్షేమ అధికారిని సాయి మౌనిక, కేపియూజి మైన్ పి ఏ శ్రీ రామ్ చందర్, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తూరు పంచాయతీ సిపిఐదే..



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ సిపిఐ అభ్యర్థి అక్కుల రాములు విజయాన్ని కోరుతూ సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్రా నరేంద్ర కుమార్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుగా ఉండటం వల్ల అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని కొత్తూరు పంచాయతీలో సింగిల్ గా సిపిఐ బరిలో ఉందని, సిపిఐ అభ్యర్థి అక్కుల రాములను ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కొత్తూరు గ్రామపంచాయతీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి అక్కుల రాములు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు షేక్ నాగుల్ మీరా, పాపకొల్లు పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గార్లపాటి వీరభద్రం, రమణయ్య, శీను, కృష్ణవేణి, శివ, హుస్సేన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్థంతి వేడుకలు



**ప్రజాపక్షం/పాల్వంచ :** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార ధీక్ష చేసి ప్రాణాలను అర్పించిన త్యాగశీలి పొట్టి శ్రీరాములు వర్థంతి వేడుకలను పాల్వంచలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వర్తక సంఘం టౌన్ అధ్యక్షులు చలవాది ప్రకాష్ మాట్లాడుతూ హక్కుల సాధన కోసం పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఆర్యవైశ్య ఉపాధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మి, నాయకులు తాటికొండ సురేష్, ఉప్పుల వెంకటేశ్వర్లు, బచ్చు శ్రీనివాస్, వంకధార ఇందిర, రేపాక పద్మజ, గుబ దుర్గా, కొప్పరపు వీరబాబు, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, చిల్లంచర్ల గిరిధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చలికోట్ల పంపిణీ



**ప్రజాపక్షం/పాల్వంచ :** చలి నండి పిల్లలకు రక్షణగా ఉండేందుకు చలికోట్ల పింపిణి చేశామని ఉల్వనూరు మాజీ ఉప సర్పంచ్ బర్ల లక్ష్మన్‌రావు అన్నారు. మండల పరిధి ఉల్వనూరు పెద్ద కలశ గొత్తికోయ గుంపులో సోమవారం 20 మంది చిన్న పిల్లలకు పాల్వంచ కేటిపిఎస్ ఉద్యోగి రామక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా చలికోట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బేతం రవి, బేతం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్న ఉద్యోగులు

**ప్రజాపక్షం/పెనుబల్లి:** బుధవారం జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మండలంలోని కొందరు ఉద్యోగులకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు ఇతర ప్రాంతాల్లో నియమించడంతో తమ ఓట్లను పోస్టల్ బ్యాలెట్ ద్వారా సోమవారం పెనుబల్లి మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటును వినియోగించుకున్నారు. పోస్టల్ ఓటు వేసేందుకు 150 మంది దరఖాస్తు చేసుకోగా 150 మంది తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలీసుల భద్రత కల్పించి ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేశారు.

# ఉరేసుకొని వ్యక్తి మృతి.. మృతదేహంతో ధర్నా



**ప్రజాపక్షం/పాల్వంచ :** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారు జామున జరిగింది. దీనితో మృతుని బందువులు మృత దేహంతో సోమవారం మద్యాహ్నం బస్టాండ్ సమీపంలో ధర్నా, రాస్తారోకో చేశారు. వివరాలిలా ఉన్నాయి. మున్సిపాలిటి పరిధి వెంగళరావు కాలనీకి చెందిన ధరావత్ హారీలాల్ (39) కూలీ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తుండేవాడు. గత 20 సంవత్సరాల క్రితం శ్రుతిలయతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. మృతుడి భార్య శ్రుతిలయ ములుగు జిల్లా వెంకటాపురం ప్రాంతంలో అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నది. ఆదివారం రాత్రి భార్యా భర్తల నడుమ వివాదం నెలకొన్నది. దీనితో తీవ్ర మనస్థాపానికి గురైన హరీలాల్ తన ఇంటి ముందు ఉన్న స్లాబ్ హుక్కుకు చీరతో ఉరి వేసుకొన్నాడు. గమనించిన మృతిడి భార్య గట్టిగా కేకలు వేసింది. దీనితో ఇంటి పక్కన ఉన్న భూక్యా రామక్రిష్ణ, మాలోత్ విజయలు వచ్చి కిందికి దింపారు. అప్పటికే మృతి చెందాడని తెలుసుకొన్నారు. అనంతరం శ్రుతిలయ తన కుమారులకు ఫోన్ చేయగా వారు నానమ్మ అయిన మంగమ్మకు విషయం తెలిపారు. శ్రుతిలయ మరొకరితో అక్రమ సంభందం పెట్టుకొన్నదని దీనితో భార్యా భర్తల నడుమ తరచూ వివాదాలు, గొడవల జరిగేవి. పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించామని కానీ ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదని, దీనిని మనసులో పెట్టుకొని శ్రుతిలయ నా కొడుకును చంపినదని మృతుడి తల్లి మంగమ్మ ఆరోపణలు చేసింది. శ్రతిలయ భర్తను ఉద్ధేశ్యపూర్వకంగా చంపివేసిందంటూ ఆమెను వెంటనే ఆరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలంటూ బందువులతో కలిసి మృతదేహంతో బస్టాండ్ సమీపంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకొన్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాదితులకు నచ్చజెప్పి చట్ట పరంగా న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దీనితో ఆందోళన విరమించారు. మృతుడి తల్లి మంగమ్మ ఫిర్యాదు మేరకు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# పై చేయే అయినా గట్టి పోటీ

**-పాలేరులో పుంజుకున్న బిఆర్ఎస్**
**-మంచి ఫలితాన్ని సాధించిన ఫ్రంట్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పాలేరు నియోజక వర్గంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పై చేయి సాధించినప్పటికీ అత్యుత్తమ ఫలితాలను నమోదు చేయలేకపోయింది. ఈ నియోజక వర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్, సిపిఎం ఫ్రంట్ కాంగ్రెస్‌కు గట్టి పోటీనిచ్చింది. అంతిమంగా కాంగ్రెస్సే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించినప్పటికీ రెండు మండల కేంద్రాల్లో ఓటమి చవి చూడక తప్పలేదు. మేజర్ పంచాయతీ అయినా నేలకొండపల్లి గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ గెలుపొందగా ముదిగొండ మండల కేంద్ర పంచాయతీని సిపిఎం భారీ మెజార్టీతో గెలుచుకుంది. మొత్తంగా నియోజక వర్గంలో 134 గ్రామ పంచాయతీలు ఉండగా కాంగ్రెస్ 78 స్థానాల్లోనూ, బిఆర్ఎస్ 34, సిపిఎం ఎనిమిది, సిపిఐ నాలుగు, ఇతరులు 10 స్థానాల్లో విజయం సాధించారు. అనేక మేజర్ పంచాయతీలలో విపక్ష కూటమి పాగా వేసింది. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి సొంత గ్రామం చేగొమ్మలోనూ ఫలితం బిఆర్ఎస్‌కే సానుకూలంగా మారింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో లాటరీ తీయగా పంచాయతీ బిఆర్ఎస్ వశమైంది. పంచాయతీ ఎన్నికల సమయం నుండి మాజీ శాసన సభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి గ్రామాల వెంట తిరుగుతూ అభ్యర్థులకు దన్నుగా నిలవగా కాంగ్రెస్ పార్టీ నుండి నాయకత్వం పని చేసినప్పటికీ అంత మెరుగైన ఫలితాలను పొందలేకపోయింది. రెండవ విడతలో జరిగిన పాలేరు నియోజక వర్గ ఫలితాలు మరోసారి ఆలోచింపజేసేవిధంగా ఉన్నాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలకు ఆశించినంత సంపూర్ణ సహకారం అందించ లేదని కొన్ని పంచాయతీలలో విపక్ష బిఆర్ఎస్ సిపిఎం కూటమిలకు సహకరించిందన్న ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. మొత్తంగా పాలేరు నియోజక వర్గంలో అధికార పార్టీని ఆలోచింపజేసే రీతిలో ఎన్నికల ఫలితాలు ఉండటం గమనార్హం.

# ఖమ్మంరూరల్ మండల సర్పంచ్‌లు వీరే..



**సిపిఐ-4, సిపిఎం-4, కాంగ్రెస్-8, బిఆర్ఎస్-5**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** 1)పల్లెగూడెంచుండూరి సృజన(సిపిఐఏకగ్రీవం),2) దారేడుబత్తుల వెంకటేశ్వర్లు(సిపిఐఏకగ్రీవం),3) కస్నాతండాపాపనాయక్(కాంగ్రెస్282),4 ) పోలేపల్లిబత్తిని మహేష్(కాంగ్రెస్88), 5) తీర్థాలశైలజాశివశంకర్(బిఆర్ఎస్‌మెజార్టీ156), 6) ఆరెకోడుఆరెంపులరమాదేవి(సిపిఎం93),7) కొండాపురందాసరి పద్మ(బిఆర్ఎస్‌మెజార్టీ 71), 8) గూడూరుపాడుపుచ్చకాయల శ్రీదేవికమలాకర్(సిపిఐమెజార్టీ13), 9)తనగంపాడు అశ్వినిరాందాస్(కాంగ్రెస్‌మెజార్టీ125), 10) పోలిశెట్టిగూడెంజాన్‌రెడ్డి(కాంగ్రెస్‌మెజార్టీ569), 11) ఆరెంపులబండి సతీష్(కాంగ్రెస్‌మెజార్టీ684) ,12) చింతపల్లిఆరెంపుల మరియమ్మ(బిఆర్ఎస్‌మెజార్టీ74), 13) గోళ్లపాడుగుండు శ్రావణి(బిఆర్ఎస్‌మెజార్టీ22), 14) పొన్నెకల్లుకోటి శ్రీనివాసరావు(సిపిఎంమెజార్టీ510), 15) ఎంవీ,వెంకటాయపాలెంవేగినాటి విజయ్(సిపిఎంమెజార్టీ814), 16)పడమటితండా బోడ భీమా(సిపిఐమెజార్టీ269), 17) కామంచికల్‌బొప్పి ప్రభాకర్(బిఆర్ఎస్‌మెజార్టీ109), 18) కాచిరాజుగూడెంమాళోత్ హరి(సిపిఎంమెజార్టీ129),19) తల్లంపాడు అంబేద్కర్(కాంగ్రెస్‌మెజార్టీ161) 20) ఆరెకోడుతండాగుగులోతు మంగమ్మ(కాంగ్రెస్‌మెజార్టీ95), 21)మంగళగూడెంమేకల సత్యనారాయణ(కాంగ్రెస్‌మెజార్టీ195)

# నూతన బస్టాండ్‌ను పరిశీలించిన రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ నాగిరెడ్డి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నూతన బస్‌స్టేషన్‌ను సందర్శించారు. బస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవలపై సమగ్ర సమచారం అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయం తరహాలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా బస్‌స్టేషన్‌లో ఉన్న టికెట్ కౌంటర్లు, ప్లాట్‌ఫారమ్‌లు, విశ్రాంతి గదులు, త్రాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రమైన క్యాంటీన్ పరిసరాలు, ప్రయాణికులకు అందుబాటు ధరలలో వస్తువులను విక్రయించడం, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. బస్‌స్టేషన్ ప్రాంగణంలో శుభ్రత, భద్రత, ప్రయాణికుల రద్దీ నిర్వహణ, బస్సుల టైమ్ మేనేజ్‌మెంట్ పై డిపో అధికారులతో చర్చించారు. రోడ్డు సౌకర్యాలు ఉన్నప్పటికీ బస్ సౌకర్యం లేని గ్రామాల వివరాలతో సమగ్ర నివేదిక తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలకు మెరుగైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించడం ఆర్టిసి ప్రధాన బాధ్యత అన్నారు. పండుగలు, పరీక్షలు, వ్యవసాయ సీజన్ వంటి సందర్భాల్లో అదనపు బస్సులు నడపటం ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి పుణ్యక్షేత్రాలకు తగినన్ని బస్సులను ఆపరేట్ చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్ ఆర్టిసి ప్రాంతీయ మేనేజర్ సరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, స్థానిక డిపో మేనేజర్ శివప్రసాద్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ రవీందర్, అకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ సంపత్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాజుమల్లాయిగూడెంలో సిపిఐ భారీ ర్యాలీ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో సిపిఐ అభ్యర్థి కోరం కోటమ్మ గెలుపును కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యు లు బాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతామని ఆయన తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివక్షకు తావులేకుండా అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. కోరం కోటమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, రావి శివరామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ నాయకులు ఉంగరాల సుధాకర్, బాగం మాధవ రావు, రాంబాబు, వెంకట్, బొమ్మగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార ముగిసింది.. పంపకం ప్రారంభమైంది..

**ప్రజాపక్షం/కల్లూరుః** గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత ప్రచారం సోమవారంతో ముగిసింది. పంపకాల ప్రభావం ప్రారంభమైంది. మండల పరిధిలోని పలు గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ కార్యకర్తలతో, అభ్యర్థులతో ఇంటింటికి సుక్క ముక్క చీర జాకెట్ ప్యాకెట్ లలో పంపిణీ చేస్తున్నారు. మైకు ప్రచారం చేయడంతో ఇంటింటికి ఎంతోకొంత కవర్లలో తమ తమ గుర్తులను పెట్టి పంపిణీ చేస్తున్నారు. ప్రతిష్టాత్మక పోటీలలో 5000 కూడా పంపిణీ చేస్తున్నట్లు చర్చలు కొనసాగుతున్నవి. ఓటర్లను తమ వైపు మలుపుకునేందుకు విపరీతమైన ప్రయత్నం చేస్తున్నారు. వలస ఓటర్లు ఇప్పటికే గ్రామాలకు తమ ఓటును వినియోగించుకునేందుకు వచ్చేస్తున్నారు. కొంతమంది ముందుగానే వచ్చారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు కొనసాగుతుంది. మండల పరిధిలో 21 గ్రామ పంచాయతీలలో 194 పోలింగ్ కేంద్రాలు 800 మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు ఎన్నికల అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలు ఓటర్లు ఈ ఎన్నికల్లో ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్ఐ హరిత ప్రజలను కోరారు.

# 19 నుండి నిరవధిక సమ్మె

## ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు




**ప్రజాపక్షం/కల్లూరుః** గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కల్లూరు మున్సిపల్ ఉద్యోగుల జీతాలను 18వ తారీకు వరకు చెల్లించిన యెడల ఈనెల 19వ తారీఖు నుండి నెరవధిక సమ్మె చేయనున్నట్లు ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు వెల్లడించారు. ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ 27 మే 2025వ తేదీన మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న కల్లూరు తో పాటు మరో ఏడు గ్రామాల్లో చేర్చుకొని మున్సిపాలిటీగా నూతనంగా మార్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే సందర్భంలో ఖమ్మం పక్కన ఉన్న గ్రామపంచాయతీని కూడా మున్సిపాలిటీగా మార్చారని మున్సిపాలిటీ అయిన రెండు నెలలకే వారికి జీతం విడుదలైందని కానీ ఆరు నెలలు కావస్తున్న కల్లూరు మున్సిపల్ ఉద్యోగులకు జీతాలు ఎందుకు విడుదల కావడం లేదో అర్థం కావడం లేదన్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని తాము భావిస్తున్నామని ఈనెల 18వ తేదీ వరకు జీతాలు మంజూరు చేయని యెడల 19వ తారీకు ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటీసును డిసెంబర్ రెండవ తేదీనే మున్సిపల్ కమిషనర్ కు అందించామని, ఈ నెల 10వ తేదీన తహశీల్దార్ దృష్టి కూడా తీసుకువెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఇంత వరకు అధికారుల్లో ఎటువంటి స్పందన కనపడలేదని తద్వారానే నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ రెండు రోజుల వ్యవధి లో అధికారుల స్పందించి జీతాల విడుదల చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ వజీర్ మియా, ఓడల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా, వేము చార్లెస్, మోదుగు సీతమ్మ, లక్కినేని ప్రవీణ్, అంజలి, కోశాధికారి కంభంపాటి ప్రకాష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జినుగు మణిరాజ్, సభ్యులు జగదీష్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.